# Badminton Teams Selected for CM Cup



03.11.2018

జేఎన్‌టియూ కాకినాడలో జరిగే సిఎం కప్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ద్రావిడ విశ్వవిద్యాలయం పురుష, మహిళా జట్లు పాల్గొనడం జరుగుతుందని వర్శిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పెంచులయ్య తెలిపారు. సోమవారం వర్శిటీ పురుష, మహిళా జట్లతో ఆయన కరచాలనం చేసి సిఎం కప్ పోటీల్లో విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా ఆచార్య పెంచులయ్య మాట్లాడతూ... సిఎం కప్ పోటీల్లో భాగంగా కాకినాడ జేఎన్‌టియూలో జనవరి 6, 7వ తేదీలలో జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో వర్శిటీ జట్లు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ విశ్వవిద్యాలయాలతో ద్రవిడ వర్శిటీ జట్లు తలపడనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కరీముల్లా, ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.




